Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శుక్రవారం, 21 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**హాజరుకానున్న 5,09,403 మంది విద్యార్థులు.. అందుబాటులో 5 నిమిషాల గ్రేస్ పీరియడ్**



హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో శుక్రవారం నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు 2,650 కేంద్రాలు ఏర్పాటు చేశామని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలకు 5,09,403 మంది విద్యార్థులు హాజరుకానుండగా, వారిలో 2,58,895 మంది బాలురు, 2,50,508 మంది బాలికలు ఉన్నారు. పరీక్షా కేంద్రాల్లో తలెత్తే సమస్యలు, విద్యార్థుల విజ్ఞప్తుల స్వకరణకు జిల్లా, రాష్ట్రస్థాయిలో 24 గంటలూ పని చేసే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని ఈవీ నరసింహా రెడ్డి చెప్పారు. ప్రతి రోజూ ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని, విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ కేటాయించినట్లు వెల్లడించారు.

# బెట్టింగ్ తారలకు ఝులక్!



**కాయ్ రాజా.. కాయ్ అంటూ కుటుంబాలను కాటేస్తున్న యాప్‌లు**

- యాప్స్ ప్రమోట్ చేసిన సెలబ్రిటీలపై కేసులు
- ఇప్పటికే 11 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు
- తాజాగా మరికొంత మందిపై కేసులు.. మొత్తం 25మంది

**కేసులు నమోదైనవారిలో దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్**

**హైదరాబాద్ సిటీబ్యూరో/శేరిలింగంపల్లి, మార్చి 20:** కుటుంబాలను చిద్రం చేస్తూ.. అమాయకుల ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్‌ల ప్రమోటర్లపై పోలీసులు కొరడా ఝులిపిస్తు న్నారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసి న 11 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై ఈ నెల 17న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదుకాగా.. గురువారం మియాపూర్ పోలీసులు ఆరు గురు సినీనటులు, 19 మంది సోషల్‌మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేశారు. కేసు నమోదైనవారిలో ప్రముఖ సినీనటులు ప్రకాశ్‌రాజ్, దగ్గుబాటి రాణా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. అనన్య నాగళ్ల, సిరిహనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృతచౌదరి, నయని పావని, నేహపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్షసాయి, సన్నియాదవ్, శ్యామల, టేస్టీతేజ, రీతుచౌదరి, సుప్రిత ఉన్నారు. వీరిపై బీఎన్ఎస్ 318(4), 112ఆర్/డబ్ల్యూ, 49 బీఎన్ఎస్, 3,3(ఎ),4టీస్‌జీఏ, 66-డీ ఐటీఏ-2000-2008 కింద కేసు నమోదైంది.

### స్పందించిన విజయ్ దేవరకొండ టీమ్

బెట్టింగ్ యాప్స్‌పై విజయ్ దేవరకొండపై నమోదైన కేసులో ఆయన టీమ్ స్పందించింది. చట్టప్రకారం నిర్వహిస్తున్న స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రకటనలు చేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. కానీ బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేశారనే రూమర్స్ ప్రసారమవుతున్నాయని, విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించిన ఆ కంపెనీలు చట్టప్రకారమే నడుస్తున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే ఆయన ప్రచారకర్తగా పరిమితమయ్యారన్నా రు. ఆయన ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్‌గా నిర్వహిస్తున్నారా లేదా అనేది తమ టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని స్పష్టం చేశారు. ఆ కంపెనీ, ప్రొడక్ట్‌కు చట్టప్రకారం అనుమతి ఉందని వెల్లడైన తర్వాతే విజయ్ - మిగతా 2వ పేజీలో




# దేశానికే మాడల్

**ఉద్యోగాల కోసం ఉత్తరాది నుంచి దక్షిణాదికి వస్తున్నారు**

**30-40 రోజుల్లో గ్రూప్-1,2,3 నియామకాలు**

**ఉద్యోగ నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం**

### వాళ్లకు టీటీడీ ఉంటే మనకు వైటీడీ

*ప్రతిసారీ మా ఎమ్మెల్యేల లేఖలతో దర్శనం ఇప్పించండని అడుక్కోవడం ఎందుకు? వాళ్లకు టీటీడీ ఉంటే.. మనకు వైటీడీ (యాదగిరిగుట్ట) ఉంది. భద్రాచలంలో రాముడు లేడా? రామప్ప లేదా!?*

*- ముఖ్యమంత్రి రేవంత్*

**హైదరాబాద్, మార్చి 20:** దేశానికే తెలంగాణ రాష్ట్రం మాడల్ అని, పదేళ్లలో గత ప్రభుత్వం చేయని పనులను తమ ప్రభుత్వం కేవలం పదినెలల్లో చేసి చూపించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ధరల నియంత్రణ, నిరు ద్యోగ రేటు తగ్గింపు, పన్నులు సేకరించడం లో తెలంగాణ ముందున్నదని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఉద్యోగాల కోసం వస్తున్నారని, గుజరాత్.. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చే సుంటే అక్కడికి పోకుండా హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకు ఎందుకొస్తున్నారని, అ భివృద్ధి మాదా.. మీదా? అని ప్రధానమంత్రి మోదీని సీఎం ప్రశ్నించారు. గురువారం రవీంద్రభారతిలో 'ప్రజా పాలనలో కొలువుల పండుగ' పేరిట పంచాయతీరాజ్, రూ రల్ డెవలప్‌మెంట్, పురపాలక శాఖల్లో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన, కారుణ్య ని యామకాలు పొందుతున్న 922 అభ్యర్థులకు నియామక పత్రాలను సీఎం రేవం త్‌రెడ్డి, మంత్రి సీతక్క అందించారు. అనంతరం అభ్యర్థులను ఉద్దేశిస్తూ సీఎం మాట్లా డారు.. ఉద్యోగాలు ఇవ్వలేదు కాబట్టే యువ త బీఆర్ఎస్‌ను ఓడించి వారి ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు. కారుణ్యం అనే పదానికి బీఆర్ఎస్‌కు అర్థం తెలియదని విమర్శించారు. నిజామాబాద్, కరీంనగర్‌లో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఓడిపోతే వారికి వెంటనే కేసీఆర్ మళ్లీ ఉద్యోగాలిచ్చారని, కానీ పదేళ్లుగా పంచాయతీరాజ్ శాఖలో చనిపోయిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వలేదన్నారు. కారుణ్య నియామకాలు కల్పించకుండా కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇ వ్వాల్సిందేనని తేల్చిచెప్పారు.

### మీరెందుకు చేయలేకపోయారు..?

చిన్నదైనా, పెద్దదైనా మొదటి అవకాశం జీవితకాలం గుర్తుంటుందని, తనకు సీఎం కంటే జడ్పీటీసీ అయినప్పుడే ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపా రు. 20ఏళ్లుగా రాజకీయంలో ఉన్నానని, తన టెంపర్‌మెంట్‌లో ఎప్పుడూ మార్పులేదని, అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ తాను ఒకేలా ఉంటానన్నారు. ఈ రోజు 500 మం దికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలిస్తున్నామని, కారుణ్య నియామకాలు ఉద్యోగుల కుటుంబాల హక్కు అని చెప్పా రు. తాము అధికారంలో రాగానే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వంలో భర్తీ చేశామని, వీటితో కలుపుకుంటే ఇప్పటివరకు దాదాపు 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.



## హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

**ఫోన్ ట్యాపింగ్ ఎఫ్ఐఆర్ కొట్టివేత**

**రాధాకిషన్‌రావుపై నమోదైన ఎఫ్ఐఆర్ కూడా**

**హైదరాబాద్, మార్చి 20:** మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కు హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఆయనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. కాంగ్రెస్ నేత, సిద్దిపేటకు చెందిన స్థిరాస్తి వ్యాపారి చక్రధరగౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో వారిద్దరినీ నిం దితులుగా పేర్కొన్నారు. తనపై న మోదైన తప్పుడు కేసును కొట్టేయాలంటూ మాజీమంత్రి హరీశ్ రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే దర్యాప్తులో భాగం గా హరీశ్‌రావును అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ కేసులో ఇరువైపుల వాదనలు ముగిసిన నేపథ్యంలో గురువారం ఎఫ్ఐఆర్‌ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు నిచ్చింది.

# పాలన చేతకాదు!

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

- ప్రజలను మోసం చేస్తున్న బడాభాయ్, చోటాభాయ్
- 27న వరంగల్ సభకు ప్రతీ పల్లె నుంచి తరలిరావాలి
- సూర్యాపేట జిల్లా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్



**సూర్యాపేట, మార్చి 20:** రాష్ట్రంలో తాండవిస్తున్న కరువు కాలం తెచ్చినది కాదని.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు ఏనాడూ ఇంతటి దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొనలేదని, ప్రతీ పంటకు అటు గోదావరి, ఇటు కృష్ణా నదుల నుంచి చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరు అందించామని గుర్తుచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ.. మళ్లీ ఢిల్లీ పాలకుల పాలైందని అన్నారు. ఇప్పటికే 40 సార్లు హస్తినకు - 2వ పేజీలో



## దద్దరిల్లిన దండకారణ్యం

# 30 మంది హతం

- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో భారీ ఎన్‌కౌంటర్లు
- భద్రతా దళాల సంయుక్త ఆపరేషన్
- ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన డీఆర్‌జీ జవాను
- ఇది భద్రతా దళాల మరో అతిపెద్ద విజయమన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఈ ఏడాది 105 మంది నక్సల్స్ మృతి
- 2026 మార్చి 31 నాటికి నక్సల్స్ రహిత భారత్: షా

**రాయ్‌పూర్, మార్చి 20:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి తుపాకులు మార్మోగాయి. బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య గురువారం జరిపిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. బీజాపూర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక జవాను మరణించాడు. 2026 మార్చి 31 నాటికి భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు మరో అతిపెద్ద విజయాన్ని సాధించాయని కేంద్రహోం మంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. బీజాపూర్‌ట్ట దంతెవాడ సరిహద్దు ప్రాంతంలోని గంగలూరు పోలీస్‌స్టేషన్ పరిధి అంద్రి - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 21 మార్చి, 2025

# విద్యుత్ శాఖ చరిత్రలో భారీ రికార్డు!

**రాష్ట్రంలో 17వేల మెగావాట్లు దాటిన విద్యుత్ గరిష్ఠ డిమాండ్**

**గురువారం 17,162 మెగావాట్ల వినియోగం**

**గతేడాది కంటే 3,500 మెగావాట్లు అధికం**

**కార్యకలాపాలు పెరగడంతోనే డిమాండ్: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**



**హైదరాబాద్, మార్చి 20:** రాష్ట్ర విద్యుత్ చరిత్రలోనే భారీ రికార్డు గురువారం నమోదైంది. సాయంత్రం 4.39 గంటలకు రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరుకుంది. గతేడాది ఇదే రోజు నమోదైన గరిష్ఠ విద్యుత్ డిమాండ్ కేవలం 13,557 మెగావాట్లు మాత్రమే. ఒక సంవత్సరంలోనే 3,500 మెగావాట్లకుపైగా డిమాండ్ పెరగడం గమనార్హం. గతేడాది మార్చి 8న 15,623 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదైంది. దీనిని ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే అధిగమించింది. మార్చి ప్రారంభం నుంచే 16,000 మెగావాట్లకుపైగా డిమాండ్ నమోదవుతూ వస్తోంది. ఈనెల 18న 16,976 మెగావాట్ల అత్యధిక డిమాండ్ నమోదయ్యింది. గురువారం సాయంత్రం ఆ రికార్డు బ్రేక్ అయ్యింది.

### ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా: డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరుకున్నా.. చిన్న ఇబ్బందికూడా లేకుండా ప్రజాప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నమోదైన డిమాండ్ రాష్ట్ర చరిత్రలో కొత్త రికార్డుగా పేర్కొన్నారు. పారిశ్రామిక, వాణిజ్య, ఐటీ కార్యకలాపాలు పెరగడంతో ఈ వేసవిలో భారీగా విద్యుత్ డిమాండ్ పెరిగిందన్నారు.

### వేసవిలో ఒక్కరు కూడా ఇబ్బంది పడొద్దు..

వేసవిలో ఏ ఒక్క వినియోగదారుడికి కూడా విద్యుత్ సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. వేసవిలో పెరుగుతున్న డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్ సరఫరా చేయడానికి జీహెచ్ఎంసీ పరిధిలోని ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్ తీసుకుంటున్న చర్యలపై అధికారులతో విద్యుత్‌సౌధలో ఆయన సమీక్షించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ డిమాండ్ వార్షిక పెరుగుదల 30 శాతానికి మించి నమోదవుతోందని, గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని బౌరంపేట, పటాన్‌చెరు, ఆర్సీపురం, మౌలాలీ, బండ్లగూడ, గచ్చిబౌలి, కైతలాపూర్, బొల్లారం ఈహెచ్‌టీ సబ్ స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచినట్టు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. సమీక్షలో ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, ట్రాన్స్‌కో జేఎండీ సీ శ్రీనివాసరావు, డైరెక్టర్లు జగత్‌రెడ్డి, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు ప్రభుత్వ వ్యయం రూ.27 కోట్లు

**అది కూడా స్పాన్సర్ల ద్వారా సమీకరిస్తాం**

**250 కోట్ల ఖర్చు చేస్తున్నారన్న విపక్షాల విమర్శలు అవాస్తవం**

**ఈ పోటీలతో ఉపాధి, పెట్టుబడి అవకాశాలు: జూపల్లి**

**మే 7న 140 దేశాల నుంచి సుందరీమణుల రాక**

**31న హైటెక్స్‌లో మిస్ వరల్డ్ ఫైనల్స్**



**హైదరాబాద్ సిటీ, మార్చి20:** మే 7 వ తేదీ నుంచి 24 రోజుల పాటు తెలంగాణాలో మిస్ వరల్డ్– 2025 పోటీలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాల నుంచి అందగత్తెలు ఈ పోటీల్లో పాల్గొంటారు. మే 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆరంభ వేడుకలు జరుగుతాయి. మే 31న హైటెక్స్‌లో మిస్ వరల్డ్ ఫైనల్స్ నిర్వహిస్తారు. ఈ పోటీల కోసం రూ.54 కోట్లు ఖర్చు కానుంది. ఇందులో ప్రభుత్వశాఖల వాటా రూ.27 కోట్లు కాగా మిస్ వరల్డ్ సంస్థ వాటా రూ.27 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రభుత్వ వాటాగా ఉన్న రూ.27 కోట్లను స్పాన్సర్ల ద్వారా సమీకరిస్తారు. ఈ పోటీల వివరాలు తెలిపేందుకు బేగంపేటలోని ప్లాజా హోటల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లే, మిస్ వరల్డ్ 2024 క్రిస్టీనా పిజ్కోవాతో పాటుగా తెలంగాణా పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక కార్యదర్శి స్మితా సభర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ డైరెక్టర్ స్టీవ్ మోర్లే తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు:** జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ పోటీల ద్వారా తెలంగాణలో ఉపాధి, పెట్టుబడి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణకు ఓ గుర్తింపు తీసుకురావడానికి 72వ మిస్ వరల్డ్ పోటీలు తోడ్పడతాయని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇవ్వలేకున్నా అందాల పోటీలకు 250 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్న ప్రతిపక్షాల విమర్శలను జూపల్లి తిప్పికొట్టారు. ప్రతిపక్షాలది పచ్చకళ్ల ధోరణి అని విమర్శించారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లే మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ అనేది అందం కన్నా అంతర్జాతీయ సంస్కృతి, సా?ధికారతకు ప్రతీక అన్నారు. ఈ పోటీలు అంతర్జాతీయ పర్యాటక, పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను ముందు వరుసలో నిలుపుతాయన్నారు.

# ఆంక్షల సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపాలన పేరిట నిర్బంధ ప్రయోగం**

**వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఓయూ బంద్**

**విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 20:** ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాలపై రిజిస్ట్రార్ ఇచ్చిన ఆంక్షల సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీఎస్‌యూ, ఏఐడీఎస్‌వో సం ఆధ్వర్యంలో ఓయూ బంద్ చేపట్టారు. సందర్భంగా తరగతులను బహిష్కరించి ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించగా.. ఆర్ట్స్ కాలేజీ ఎదుట వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఆర్ఎల్ మూర్తి, నెల్లి సత్య, లెనిన్, అనిల్, అల్లూరి విజయ, కోట ఆనందరావు తదితరులు మాట్లాడుతూ ఓయూ రిజిస్ట్రార్ ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని వారం రోజులుగా శాంతి యుతంగా పోరాడుతున్నా ప్రభుత్వం, ఓయూ వీసీ, రిజిస్ట్రార్ పట్టు వీడటం లేదన్నారు. ఓయూ అధికారుల వైఖరిని నిరసిస్తూ బంద్ నిర్వహించినట్టు పేర్కొన్నారు. నిరసనలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన దండకారణ్యం.. 30 మంది హతం

(మొదటి పేజీ తరువాయి)

అడవుల్లో మావోయి స్టులు ఉన్నట్టు భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఛత్తీస్‌గఢ్ టాస్క్ ఫోర్స్ బృందం, డీఆర్జీ బృందం సంయుక్తంగా గురువారం ఉదయం కూంబింగ్‌ను ప్రారంభించాయి. ఉదయం 7 గంటలకు భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పు ల్లో 26 మంది మావోయి స్టులు మృతి చెందారు. కాంకెర్ జిల్లాలోని కొరాస్కోడ్ గ్రామ సమీపంలో బీఎస్ఎఫ్, డీఆర్జీ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి 26 మంది మావోయిస్టుల మృతదేహాలను అలాగే కాంకెర్‌లోని ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి మావోయిస్టులకు చెందిన నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించారు.

ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు చోట్ల భద్రతా దళాలు గురువారం జరిపిన రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు జరిపిన ఎదురుకాల్పుల్లో ఒక జవాను అమరుడయ్యారు. బీజాపూర్, కాం కెర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశాల నుంచి మవోయిస్టులకు చెందిన 30 మృతదేహాలతోపాటు భారీ మొత్తంలో ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు ఛత్తీస్‌గఢ్ పోలీసులు స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కూడా మద్దతిస్తోంది. ఈ క్రమంలోనే ఆ రాష్ట్రంలోని దండకారణ్యాన్ని భద్రతా దళాలు జల్లెడ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజాపూర్– దత్తెవాడ సరిహద్దు ప్రాంతంలోని గంగలూరు అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో



మావోయిస్టులు ఉన్నట్టు భద్రతా దళాలకు సమా చారం అందింది. దీంతో గురువారం ఉదయం టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు (డీఆర్జీ), సీఆర్పీఎఫ్ బృందాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఉదయం 7 గంటలకు భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు మొదల య్యాయి. కొన్ని గంటలపాటు జరిగిన ఈ కాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మరణిం చారు. ఎదురుకాల్పుల్లో ఓయం రాజు అనే డీఆర్జీ జావాను ప్రాణాలు కోల్పోగా మరో జవాను ఐఈడీ పేలడంతో తీవ్రం గా గాయపడ్డారు. గాయపడ్డ జవానును అధికారులు స్థానికం గా ఉన్న ఆసుపత్రికి తరలించారు. కోల్పోయారు. మరోవైపు కాంకెర్ జిల్లాలోని కొరాస్కోడ్ గ్రామ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్, డీఆర్జీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేష న్‌లో మరో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు విడిచారు. తాజా ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన మావోయిస్టుల సంఖ్య తో కలిపి ఇప్పటి వరకు ఈ ఏడాదిలో ఎన్‌కౌంటర్లలో మర ణించిన మావోయి స్టుల సంఖ్య 105కు చేరింది. ఇందులో 89 మంది బస్తర్ డివిజన్‌కు చెందిన వాళ్లే ఉన్నారు.

### వారంలో 83మంది మావోయిస్టులు హతం

భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత ఏడాది నుంచి మావోయిస్టుల ఏరివే తను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే భద్రతా బలగాలు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆయుధాలతను విని యోగిస్తూ మావోయిస్టు స్థావరాలే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం లొంగిపోవా లనుకునే మావోయిస్టులకు 'ఆపరేషన్ చేయూత' పేరుతో పునరావాస సౌకర్యాలను కల్పిస్తోంది. దీంతో ఆయు ధాలు చేతబట్టి, అడవిబాట పట్టిన మావోయిస్టులు నేడు జనజీవన స్రవంతివైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవలం వారం వ్యవధిలోనే 83 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈనెల 15న మల్టీజోన్–1 డీఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఎదుట వివిధ క్యాడర్లకు చెందిన 64 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అలాగే 17వ తేదీన మరో 19 మంది ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. దీంతో వారం వ్యవధిలో పోలీసుల ఎదుట లొంగిపోయిన ఛతీస్‌గఢ్ మావోయిస్టుల సంఖ్య 83కు చేరింది.

### ఇది మరో అతిపెద్ద విజయం

**ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన తాజా ఎన్‌కౌంటర్‌ను నక్సల్స్ రహిత భారత్‌ను రూపొం దించే ఆపరేషన్‌లో భద్రతా దళాలు సాధించిన మరో అతిపెద్ద విజయంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారు. ఎన్‌కౌంటర్‌పై ఎక్స్ వేదికగా షా స్పందించారు. 'అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ కొందరు మావో యిస్టులు లొంగిపోవడం లేదు. భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే క్రమంలో లొంగిపోవడానికి నిరాకరిస్తున్న మావోయిస్టుల పట్ల ప్రధాని నరేం ద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. 2026 మార్చి 31 నాటికి దేశం పూర్తిగా నక్సల్స్ రహితంగా మారుతుంది' అని తన పోస్ట్‌లో షా పేర్కొన్నారు.**

# పాలన చేతకాదు! కాంగ్రెస్ తెచ్చిన కరువు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వందల కోట్ల రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి డబ్బు మూటలను తీసుకెళ్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో మొత్తం రైతు రుణమాఫీ చేయాల్సి ఉన్నది. రూ.49,500 కోట్లని చెప్పిన ముఖ్యమంత్రి, రెండు రోజుల తర్వాత రూ.40వేల కోట్లని చెప్పారన్నారు. ఇప్పుడేమో రూ.20 వేల కోట్లేనని అసెంబ్లీలో చెప్పుకుంటున్నారని, తాను ఎక్కడికి వెళ్లినా అక్కడి రైతులు తమకు రుణమాఫీ కాలేదని గగ్గోలు పెడుతున్నారని తెలిపారు.

### పర్సంటేజీలపైనే రేవంత్ దృష్టి..

కేసీఆర్ పాలనలో చూసిన అభివృద్ధి నేడు మాయమైందని, ప్రతీ గ్రామానికి మంచినీళ్లు ఇచ్చామని, రవాణా మార్గాలను మెరుగుపరిచామని కేటీఆర్ గుర్తుచేశారు. చిన్నవయసులో సీఎం అయిన రేవంత్‌రెడ్డి తన తీరు మార్చుకుని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటునిస్తాడని అనుకుంటే.. పర్సనాలిటీమీద కాకుండా ప ర్సంటేజీలపైనే తన దృష్టినంతా కేంద్రీకరించాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పా లన చేతకాదని విమర్శించారు. భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చోటులేకుండా పోయిందన్నారు.

### వరంగల్ సభకు తరలిరావాలి..

సాయుధ పోరాటంలో ఉమ్మడి నల్లగొండకు గొప్ప చరిత్ర ఉందని నిజాం పాలకులను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన చరిత్ర ఉందని కేటీఆర్ తెలిపారు. ఈ నెల 27న గులాబీ



జెండా పార్టీ ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకుం టున్న సందర్భంగా వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు, ఈ సభకు ప్రతీ గ్రామం నుంచి ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం లో బడాభాయ్, రాష్ట్రంలో చోటాభాయ్ కలిసి ప్రజలను మో సం చేస్తున్నారని, బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని ఆ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని కోరారు. తెలం గాణలో శూన్యం నుంచి సునామీ సృష్టించిన నేత కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యా మ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికే పదవులు వస్తా యని, వారందరికీ శిరస్సువంచి వందనం చేస్తున్నానని తెలిపారు.

### ఎన్నో ఉద్యమాలు చేశాం

కేసీఆర్ అంటేనే బీఆర్ఎస్ అని.. బీఆర్ఎస్ అంటేనే కేసీఆర్ అని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చెప్పారు. 2001లో టీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇక్కడే ప్రకటించి అనేక ఉద్యమా లు చేసిందని, స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఉమ్మడి నల్లగొండను ఫ్లోరోసిస్ నుంచి కాపాడుకున్నామ న్నారు. సూర్యాపేట జిల్లాగా మార్చుకుని అనేక అభివృద్ధి కార్యక్రమా లను పూర్తి చేసుకున్నామన్నారు. మెడికల్ కళాశాల, మినీ ట్యాంక్‌బండ్, విశాలమైన రోడ్లు, దామరచర్ల విద్యుత్ ప్లాం ట్.. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. సమావేశంలో బొల్లం మల్లయ్య యాదవ్, గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ తారలకు ఝలక్!

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాడ్‌కు ప్రచారకర్తగా ఉంటారని, అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు ఆయన బ్రాం డ్ అంబాసిడర్‌గా పనిచేశారని వెల్లడించారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు సుప్రీంకోర్టు సైతం తెలిపిందన్నారు. ఏ 23 అనే కంపెనీతో ఒప్పందం గతేడాది ముగిసిందని చెప్పారు. ఇప్పుడు ఆ సంస్థతో విజయ్‌కి ఎలాంటి సంబంధం లేదని, విజ య్ విషయంలో పలు మాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు.

### 9 ఏండ్ల క్రితం యాడ్ చేశా.. ఆ కంపెనీకి నోటీసులు పంపా: ప్రకాశ్‌రాజ్

మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపై ప్రకాశ్‌రాజ్ తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేశారు. ప్రస్తుతం తాను ఓ షూటింగ్‌లో ఉన్నానని తెలిపారు. 9ఏండ్ల కింద ఏడాది ఒప్పందంలో భాగంగా వీడియో చేశానని ఆ యాడ్‌పై చర్చ నడుస్తోందన్నారు. అందరినీ ప్రశ్నించే తాను సమాధానం చెప్పాలి కదా, మీరెలా చేస్తారని పలువురు తనను ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. 2016లో ఓ యాడ్ వచ్చిందని, ఆ కంపెనీతో వీడియో చేసింది వాస్తవమని వెల్లడించారు. అది తప్పని తెలుసుకుని కొన్ని నెలలకే వదిలేశానని, 2017లో కాంట్రాక్ట్ పొడగించమని కోరినా తాను ఒప్పుకోలేదన్నారు. అది తప్పని తెలుసుకుని దాన్ని ప్రసారం చేయొద్దని కోరానని, ఆ తర్వాత ఏ గేమింగ్ యాప్స్‌కు యాడ్ చేయలేదని స్పష్టం చేశారు. 2021లో ఆ కంపెనీ తన యాడ్‌ను మరో కంపెనీకి అమ్మిందని, వారు ఆ యాడ్‌ను వాడినందుకు ఆ కంపెనీకి లీగల్ నోటీసులు పంపానని చెప్పారు. ఇప్పటివరకు పోలీసుల నుంచి తనకు ఏ సందేశం లేదని తెలిపారు.

### నైపుణ్యం ఆధారిత గేమ్‌లకు ? అంబాసిడర్‌గా ఒప్పందం: రానా టీమ్

బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు దగ్గుబాటి రానాపై నమోదైన కేసులో ఆయన టీమ్ స్పందించింది. నైపుణ్యం ఆధారిత గేమ్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడానికి ఒక కంపెనీతో ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారని, ఆ ఒప్పందం గడువు 2017లో ముగిసిందని వెల్లడించింది. ఆన్‌లైన్ నైపుణ్యం ఆధారిత గేమ్‌లను చట్టబద్ధంగా అనుమతించిన వాటికే రానా ఆమోదం చెప్పారని పేర్కొంది. జూదానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు గుర్తించిన ఆన్‌లైన్ గేమ్‌లను హైలెట్ చేయడం చాలా అవసరమని, ఈ గేమ్‌లు నైపుణ్యంపై ఆధారపడి ఉన్నాయని, అందువల్ల చట్టబద్ధంగా అనుమతించినట్లు కోర్టు చెప్పిందని పేర్కొంది.

### విచారణకు హాజరైన విష్ణుప్రియ, రీతూ చౌదరి

ఈ నెల 11న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఆ కేసులో ఉన్న యాంకర్ విష్ణుప్రియ, నటి రీతూ చౌదరి పోలీసుల విచారణకు హాజరయ్యారు. గురువారం ఉదయం 10.30 గంటలకు లాయర్‌తో స్టేషన్‌కు వచ్చిన విష్ణుప్రియను రాత్రి 9గంటల వరకు పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా సంచలన విషయాలు వెల్లడయ్యాయి. తాను 15 బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్స్ చేశానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. అందుకోసం ఆమె భారీగా డబ్బులు తీసుకున్నట్లు చెప్పారు. ఒక్కో వీడియోకు రూ.90వేలు తీసుకున్నట్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. విష్ణుప్రియ చెప్పిన వివరాలను రికార్డు చేసిన పోలీసులు ఆమె ఫోన్‌ను సీజ్ చేసినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం నటి రీతూ చౌదరి పోలీసుల విచారణకు హాజరయ్యారు. ఎవరు చెబితే వీడియోలు చేశారు..? ఎంత డబ్బు తీసుకున్నారు..? అని ప్రశ్నించి వారి ఖాతా వివరాలను కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్‌ల పేరిట వేల కోట్ల వ్యాపారం నడిచే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ కేసులో ఈడీ దృష్టిసారించింది. యాప్‌లకు ప్రమోషన్స్ చేసిన లావాదేవీలపై దృష్టి సారించినట్లు, వారి ఖాతా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పటికే ఈ కేసులో టేస్టీతేజ, కానిస్టేబుల్ కిరణ్‌గౌడ్‌ను పోలీసులు విచారించారు. మరో ఏడుగురు విచారణకు హాజరుకావాల్సి ఉంది. కాగా ఇప్పటికే వీరంతా ఇకపై బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేయబోమని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

### వారిపై రెండు పోలీస్ స్టేషన్లలో కేసులు

బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన కేసులో పలువురిపై పంజాగుట్ట, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోద య్యాయి. ఇమ్రాన్‌ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, సన్నియాదవ్, శ్యామ ల, టేస్టీతేజ, రీతు చౌదరి, సుప్రిత తదితరులపై రెండు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

## మెట్రోలో బెట్టింగ్ యాప్స్ యాడ్స్!

### ప్రయాణికులు, నెటిజెన్ల విమర్శలు

హైదరాబాద్ మెట్రో రైళ్లలో పలు బెట్టింగ్ యాప్స్ యాడ్స్ రావడంపై ప్రయాణికులు, నెటిజన్లు మండిపడుతున్నారు. పలు మెట్రో రైళ్లకు వేసిన యాడ్స్ స్టికర్లు, లోపల వేసిన స్టిక్కర్ల ఫొటోలు, వీడియోలపై విరుచుకుపడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమాదంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కు ట్యాగ్ చేస్తూ హెచ్ఎంఆర్ఎల్, ఎల్అండ్‌టీ మెట్రో యాజ మాన్యంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్స్ నిర్వహించిన సినీతారలు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు పెట్టారని, మెట్రో రైళ్లలో ప్రచారం చేయడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు.

### బెట్టింగ్ యాప్స్ ప్రకటనలను తొలగించాలి: ఎన్వీఎస్‌రెడ్డి ఆదేశం

కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనలున్నట్లు తన దృష్టికొచ్చిందని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఆ ప్రకటనలను గురువారం రాత్రే తొలగించాలని సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# బడుగు,బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

### ఉప్పల్ నియోజకవర్గం
### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. 30 ఏళ్లుగా సాధ్యం కాదు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంపు ఈ రెండు చారిత్రాత్మకమైన బిల్లులకు ఆమోదం తెలుపడం పట్ల హర్షిస్తూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ,డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి పిలుపు మేరకు ఉప్పల్,చిల్కానగర్ డివిజన్ లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉప్పల్ చౌరస్తా లో సంబురాలను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. బిఆర్.అంబెడ్కర్ విగ్రహానికి మహాత్మా జ్యోతిరావు పూలే, చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, బాణా సంచ పేల్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ ,చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,ఆకారపు అరుణ్ ,రాజేష్ ముదిరాజ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ,బజారు జగన్నాథ్ గౌడ్,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,ఆగం రెడ్డి కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్ ,తుమ్మల దేవి రెడ్డి ,లూకాస్ ,అమరేశ్వరి,భాస్కర్ రెడ్డి. పశికంటి నాగరాజు.మహంకాళి రాజు ,నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్. శ్రీనివాస్ రెడ్డి. సత్తి రెడ్డి ,బొట్టు రాజేష్ ,గండికోట గణేష్ ,దండుగల శంకర్. తూరిపాటి జంగయ్య.. భూసం రఘునాథ్ రెడ్డి. రామ్ రెడ్డి. కృష్ణారెడ్డి. కంచమీద శీను. నాగారం వెంకటేష్.ప్రేమ్.సుఖ జీవన్. బకరం అరుణ్.వెంకట్ రెడ్డి .బుతుకురి రాజు.బుతుకురి మధన్ గౌడ్ .సుధాకర్.డేవిడ్.అన్వర్ .అఫ్జల్.వహీద్. ఆసిఫ్.ప్రశాంత్ రెడ్డి.బజార్ నవీన్ గౌడ్,ముదిగొండ రవి నవీన్.రంగుల శేఖర్ సాయి చంద్రశేఖర్ రెడ్డి, వంశి గౌడ్, పాలడుగు సంపత్. మాశెట్టి రాఘవేందర్,పూజారి హనుమంతు మంద సుమన్ రెడ్డి. ఎడ్ల అంజయ్య. పల్లె రమేష్. రాధాకృష్ణ. కిరణ్ సురేష్ గుప్త.జగదీష్ ముదిరాజ్. గీత,సంధ్య. జ్యోతి.గండికోట భారత్,పాషా.పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన

### అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్
### ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ లో సుమారు 1 కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపనలు చేశారు.బ్యాంక్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.కళ్యాణపురి ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు మోటార్ పనులకు శంకుస్థాపన చేశారు.హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు.చిల్కానగర్ గుట్టపై, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, నార్త్ కళ్యాణ్ పూరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నీ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో అటు బస్తీలలో కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరుపుతున్నామని డివిజన్ లో మౌలిక సదుపాయాలు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, సీవరేజ్ లైన్లు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై తిరుగుతూ కాలనీలలో బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్ లోని 80% శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి నిధుల సేకరణలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఈ వెన్నెల గౌడ్ ఏ ఈ రాధిక మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు కాలనీలోని సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా ఈటల రాజేంద్ర జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 20(వాయిస్ టుడే)బీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ రెడ్డి రచ్చ చక్రధర్ జగదీష్ వీరాచారి ఎస్ శ్రీనివాస్ నరేష్ గౌడ్ సునీల్ పటేల్ బి సత్య మంజునాథ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో చారిత్రక బిల్లుల మోదం సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యం

### రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గుడ్ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 20(వాయిస్ టుడే): జగద్గిరిగుట్ట రాష్ట్రీయ దళిత సేన ముఖ్య కార్యకర్తల సమావేశం డాక్టర్ జాంగిర్ హుస్సేన్ అధ్యక్షతన కార్యాలయంలో జరిగినది ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు అండగా నిలబడి సామాజిక న్యాయం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తెలంగాణలో కులగనన్న జరిపి బీసీలకు 42 శాతం ఎస్సీ వర్గీకరణ శాసనసభలో ఆమోదించి చట్టాన్ని తయారుచేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశంలో మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించిందని అన్నారు మరియు దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్ ప్రధాన కార్యదర్శి బాలరాజు గారు తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ ఇచ్చిన హామీలను గ్యారెంటీలను అమలు చేస్తున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సంఘాలు పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్ జేబీ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి హైదరాబాదులో లక్ష మందితో అభినందన బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గున్న బాబా ఫాసి ఉద్దీన్



జూబ్లీహిల్స్ 20 మార్చ్ (వాయిస్ టుడే)బీ బోరబండ డివిజన్ సైట్ 3 లో కాంగ్రెస్ సీనియర్ లీడర్ జాకీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్.. ఇఫ్తార్ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖాసీం బేగ్.. ఏజాజ్ బేగ్..అహ్మద్ మొల్సాబ్.. సుభాని. రవి నాయుడు.. మునీర్.. ఉబ్రహీం.. ఇతరులు పాల్గొన్నారు




## యువత కేరింతల నడుమ జోరుగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ

కుత్బుల్లాపూర్ మార్చ్ 20(వాయిస్ టుడే): 129 - సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి , అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్బంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.... పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్లో పూర్తిగా విస్మరించారు

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి



హైదరాబాద్, మార్చ్ 20 (వాయిస్ టూడే): తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణి కులను తమ గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రోకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నా మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులు కేటాయించకపోవడం నగరవాసులను తీవ్రంగా అవమానించడమే. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్ఎన్డిపి, ఎస్.ఆర్. డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు. తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానుంది. బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదు అన్నారు.

## 42% పీసీలకు రిజర్వేషన్ కల్పించడం కోసం బిల్లు పెట్టడం ఆర్ కృష్ణయ్య కృషి ఫలితమే

### బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణి శ్రీకాంత్



హైదరాబాద్, మార్చి 20 ( వాయిస్ టూ డే): బీసీల హక్కుల కోసం బీసీ సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న ఆరు కృష్ణయ్య తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణకు ముందు కూడా గత ప్రభుత్వాన్ని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలుమార్లు బీసీలకు రిజర్వేషన్లు కావాలని చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు కావాలని బీసీల జనాభా లెక్కంచాలని ఎన్నోసార్లు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ప్రయత్నం చేయడం జరిగింది. దాని ప్రయత్న ఫలితమే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభల బిల్లు ప్రవేశపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణి శ్రీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఆర్ కృష్ణయ్య కి ధన్యవాదాలు తెలియజేశారు.



## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

### రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

జూబ్లీహిల్స్ 20 మార్చ్( వాయిస్ టుడే): బోరబండ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా లీడర్. బోరబండ కార్పొరేటర్ సతీమణి హబీబ సుల్తానా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు బండారి అశోక్, బస్తీ అద్యక్షులు అనంద్ కుమార్, కాసుల మహెష్, చెట్టి దేవేందర్, బల్ రాజు గౌడ్, గోగుల్ల వెంకటేశ్, వెంకటేష్, యూత్ ప్రెశిడెంట్ వినయ్ వర్మ, రాము గౌడ్, మున్నా, కృష్ణ, షన్ను, జరీనా, వేముల రేణుక, లక్ష్మి నాయక్, నర్స, తదితరులు పాల్గోన్నారు.



## మణికొండలో పలు అభివృద్ధి కొరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యేతో చర్చ

రాజేంద్ర నగర్. 20 మార్చ్ (వాయిస్ టుడే): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ మరియు నాయకులు ఎమ్మెల్లే ను సన్మానించి. మున్సిపాలిటీలో ని పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించడం జరిగిందన్నారు..



## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్

కుత్బుల్లాపూర్ మార్చ్ 20(వాయిస్ టుడే): 129 – సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "దావత్ – ఇ – ఇఫ్తార్" కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.... ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయి. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## 42 శాతం బీసీ బిల్లును ఆమోదించడం అభినందనీయం: పొన్నం దేవరాజ్ గౌడ్

### రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయం వద్ద న్యాయవాదుల సంబురాలు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: బీసీలకు 42 శాతం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని హర్షిస్తూ గురువారం ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయాల ప్రాంగణంలో న్యాయవాదులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం బీసీలకు విద్య, ఉద్యోగ, రంగాల్లో అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం అవకాశాలు కల్పించిన విధంగానే పార్లమెంటులో కూడా బీసీ బిల్లును ఆమోదించేలా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా రమేష్, బొడ్డు భిక్షపతి గౌడ్, శంకరయ్య, భిక్షమయ్య, బర్ల సునీత, కేరిత్, అనసూయ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదించడం అభినందనీయం

**– కాంగ్రెస్ నాయకుడు గాలి అనిల్ కుమార్**

**– మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం అభినందనీయమని కాంగ్రెస్ నేత గాలి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా.. కాంగ్రెస్ సర్కారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని అభినందించారు. అన్ని రాజకీయపార్టీలు అనివార్యంగా బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేయడంతోపాటు బీసీ రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదించిందని చెప్పారు. ఈ మేరకు గురువారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం గాలి మీడియాతో మాట్లాడుతూ.. యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున తెలంగాణ ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని చెప్పుకొచ్చారు. ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సన్నీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసి నీ సన్నీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.





కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందులో తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

– (వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్

## 24న పటాన్చెరులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు



పటాన్చెరు: రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మతపెద్దల సూచనలకు అనుగుణంగా ఈ నెల 24వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 25 సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిరా?నాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, అఫ్జల్, లియాకత్, హమీద్, అజ్మత్, మోసీన్, మేరాజ్ ఖాన్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి రంగాలను ఎంచుకుంటూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ యువత నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలే కాకుండా ఉద్యోగ కల్పనకు ప్రయత్నం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉద్యోగం రాలేదని నిరాశ పడకుండా ఉపాధి రంగాలను ఎంచుకుంటూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మార్క రాజ్ కుమార్ గౌడ్, గంధసిరి వీరన్న గౌడ్ నేతృత్వంలో గాంధీనగర్ కవాడిగూడ లో ఏర్పాటు చేసిన డెక్కన్ చాయ్ సెంటర్ ను గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఉద్యోగ నోటిఫికేషన్ వేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న స్కీములతో ఏదో ఒక రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. యువత ముందుకు వచ్చి స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్తూ ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిషానీ కలిసిన MLC అంజిరెడ్డి

కేంద్ర మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,మరియు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ తో కలిసి కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయినా MLC అంజిరెడ్డి వారి సతీమణి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి . ఈ కార్యక్రమంలో MPలు DK అరుణ,, అరవింద్ ధర్మపురి,.కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, గోడం నగేష్, మాల్కా కొమురయ్య, Ex. MLC రాంచందర్ రావు పాల్గొన్నారు.







# ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

### ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పరిశ్రమకు అవసరాలకు తగ్గట్టు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను అలవరచుకుంటే, ఆ రంగంలోనే లెక్కకు మిక్కిలిగా ఉపాధి అవకాశాలున్నాయని బెంగళూరులోని ఎస్ఎస్ టెక్నాలజీస్ స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏరోనాటిక్స్, స్పేస్, డిఫెన్స్ లో విజయవంతంమైన కెరీర్ కోసం డిజైన్ ఇన్నోవేషన్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. చైనా ఉత్పత్తులు, యాప్ లపై భారత ప్రభుత్వం నిషేధం విధించాక స్వదేశీ ఉత్పత్తికి ముందుకు రావడం ఏరోస్పేస్, రక్షణ రంగాలలో గణనీయమైన అవకాశాలను సృష్టించిందని ధనీష్ చెప్పారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ కంపెనీలు తామే స్వయంగా, లేదా భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో భారతదేశంలో తయారీ యూనిట్లను స్థాపించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్ డీఎల్), దాని అనుబంధ సంస్థలు దేశీయంగా రక్షణ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి, తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ధనీష్ చెప్పారు. రానున్న ఐదేళ్లలో రక్షణ రంగంలో పరిశోధన, ఆవిష్కరణల కోసం దాదాపు రూ.499 కోట్ల బడ్జెట్ ఆమోదించినట్టు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాంకేతిక భాగస్వామ్యం ద్వారా మనదేశంలో రక్షణ ఉత్పత్తుల ఉత్పత్తిని సులభతరం చేయడానికి ప్రభుత్వం ఇతర దేశాలతో అనేక అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా రక్షణ కారిడార్లు, ఏరోస్పేస్ పార్కులు నెలకొల్పుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, లాక్ హీడ్ మార్టిన్, సఫ్రాన్ వంటి ప్రముఖ ఏరోస్పేస్, రక్షణ సంస్థలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గుజరాత్లో ప్రతిపాదిత ఎయిర్ బస్–టాటా విమానాల తయారీ సౌకర్యం, రక్షణలో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఎఫ్డీఐ) పొందే ధీరూభాయ్ అంబానీ ఏరోస్పేస్ పార్క్, హైదరాబాద్ లో తయారవుతున్న బోయింగ్ విడిభాగాలు, జీఎంఆర్ ఏరోస్పేస్ పార్కులో దేశంలోనే అతి పెద్ద విమాన ఇంజన్ నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్వో) సౌకర్యాన్ని ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం సఫ్రాన్ ఏర్పాటు చేయడం, ఏరోస్పేస్–రక్షణ రంగ తయారీకి ప్రధాన కేంద్రంగా తెలంగాణ ఎదుగుతున్న కీలక పరిణాలను ధనీస్ వివరించారు. ఈ పరిణామాలు ఏరోస్పేస్, రక్షణ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగుతున్న డిమాండ్ ను సూచిస్తోందని చెప్పారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేసి, సత్కరించారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు ముందుకొచ్చి లైబ్రరీలకు స్థలాన్ని కేటాయించాలి

**లైబ్రరీల గూర్చి భవిష్యత్తు ఆలోచన చేపట్టాలి.....**

**సిటీ సెంటర్ లైబ్రరీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి....**



సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): లైబ్రరీలతోనే జ్ఞాన సంపద ఏర్పడుతుందని సిటీ సెంటర్ లైబ్రరీ చైర్మన్ కే ఉపేందర్ రెడ్డి అన్నారు. కానీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లైబ్రరీలను విస్మరించి విద్యార్థులు నిరుద్యోగులు వృద్ధులకు గ్రంథాలయాలను దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి నుండి ప్రతినెల గ్రంథాలయాలకు రావలసిన పది కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించి గ్రంథాలయాలు కుంటు పడే విధంగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చిక్కడపల్లి లోని సిటీ సెంటర్ లైబ్రరీలో సెక్రటరీ పద్మజా తో కలిసి చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని నగర ఎమ్మెల్యేలు ప్రతి నియోజకవర్గంలో 1000 గజాల స్థలంను కేటాయించేందుకు కృషి చేయాలని కోరారు. స్థలాలు కేటాయించిన వెంటనే గ్రంథాలయాల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి అధిక నిధులు వెచ్చించి గ్రంథాలయాలకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అన్ని దానాల్లో కల్లా విద్యాదానం చాలా గొప్పదని ఇరుకు గదిలో చదువు కోలేక విద్యలో హైదరాబాద్ నగరం వెనకబడి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రంథాలయాలను మెరుగుపరుస్తున్నామని దీనిలో భాగంగానే వైఫై ఏర్పాటు చేస్తూ డిజిటల్ గ్రంథాలయాల వైపు దృష్టి సారిస్తున్నామని వివరించారు. రానున్న రోజుల్లో డిజిటల్ గ్రంథాల పైన ఎక్కువ ఫోకస్ చేస్తున్నామన్నారు. జిహెచ్ఎంసి నుండి గ్రంథాలయలకు రావలసిన సెస్ డబ్బుల్ని డైరెక్టుగా గ్రంథాలయాలు వాడుకునేలా అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలానే గ్రంథాలయాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు మధ్య కంచెను తొలగించిన హైడ్రా

సికింద్రాబాద్, మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్డును కుదించి ఏర్పాటుచేసిన ఇనుప కంచెను హైడ్రా సిబ్బంది తొలగించారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడలోని కల్పన థియేటర్ సమీపంలో ఇటీవల ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. కాగా మిగిలిన స్థలంలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణం ఆగిపోయింది. దీనితో భూమి అన్యాక్రాంతం కాకుండా డబుల్ బెడ్ రూమ్ నిర్వాసితులు, ప్రభుత్వం, చుట్టూ కంచె ఏర్పాటు చేసింది. అయితే అటుగా ఉన్న అపార్ట్మెంట్ వాసులు రోడ్డున కుదించి కంచే వేశారని హైడ్రా కు కంప్లైంట్ చేయడంతో అధికారులు వచ్చి ఇటీవల పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం హైడ్రా సిబ్బంది అక్కడికి చేరుకొని రోడ్ సైడ్ వేసిన ఇనుప కంచెను తొలగించి రోడ్డును క్లియర్ చేశారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

**న్యాయవాదుల సురక్ష సమితి డిమాండ్**




సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యాయవాదులపై భౌతిక దాడులు జరుగుతున్న తరుణంలో న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలనీ తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి డిమాండ్ చేసింది. గురువారం రోజు తెలంగాణ న్యాయవాదుల సురక్ష సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాదులపై భౌతిక దాడులు జరుగుతున్న తరుణంలో న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 35 (త్రీ) బిఎన్ఎస్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సెక్షన్ వల్ల పోలీస్ స్టేషన్లో అవినీతి పెరుగుతుందని, న్యాయవదులకు పని లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఐదు సంవత్సరాలు 5000 రూపాయల స్టైఫెండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా స్టేఫెన్డ్ అమలు చేయాలని కోరారు. 10 లక్షల తో కూడిన ఆరోగ్య భీమ హెల్త్ కార్డులను కల్పించాలని, నెట్వర్క్ హాస్పిటల్స్ సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పేద అడ్వకేట్ లకు డబుల్ బెడ్ రూమ్ లాంటి పథకాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ న్యాయవాదుల కోసం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని కోరారు. అసెంబ్లీ నడుస్తున్న సమావేశంలో అయినా ఈ అంశాల పైన చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం. అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆవుల సత్యనారాయణ, అడ్వకేట్ వివేకానంద్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ మమ్మద్ అహ్మద్ పాషా, న్యాయవాది ఈ.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ ప్రజలందరినీ ఒకే తల్లి బిడ్డలుగా కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుంది....

**రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్...**

సికింద్రాబాద్, మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ ప్రజలందరినీ ఒకే తల్లి బిడ్డలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం సాయంత్రం వారాసిగూడ లో జర్నలిస్ట్ అబ్దుల్ బషీర్, మోహమ్మద్ అస్గర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ ఇఫ్తార్ విందులో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ప్రతి పౌరుడికి అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. మతం ఆధ్యాత్మికత, భక్తి, విశ్వాసాలకు సంబంధించిన పవిత్రమైన భావన అని, దాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం లేదా ఓటు బ్యాంకు లక్ష్యాలకు వాడుకో కూడదని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం లో ముస్లిం సోదరులు, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు పాటిస్తూ నమాజులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమాజం, దేశం సుఖశాంతులు పొందాలని వారు ప్రార్థిస్తారని, ఇదే రంజాన్ సారాంశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఎం. సాయి కుమార్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఈటల రాజేందర్‌ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర బిజెపి ఓబీసీ నాయకులు

సికింద్రాబాద్, మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకొని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించిన రాష్ట్ర బిజెపి ఓబీసీ నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ కైలాసపతి గౌడ్, బిజెపి ఓబీసీ నాయకులు బొమ్మ గౌని రఘుపతి గౌడ్, అల్కాపురి సురేష్, కట్ట భాస్కర్, బానోతు రమేష్ నాయక్, తదితరులు అనంతరం ఈటెల జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ఓబీసీ నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.



## బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయం

**టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి**

కూకట్ పల్లిబీ మార్చ్ 20(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి మరియు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ ఏ.గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, షేక్ ఇబ్రహీం, ఏ కృష్ణ,అశోక్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, రాము గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, వెంకటరెడ్డి, నరేందర్ గౌడ్, లక్ష్మీపతి రాజు, రాములు మరియు బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నిరాశే.... ప్రభుత్వం ఆదుకోవాలి....

**చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్....**




సికింద్రాబాద్, మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): చేనేత కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా చేనేత, నేత కార్మికులకు నిరాశే మిగిల్చిందని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గురువారం అంబర్పేట్ లో జరిగిన చైతన్య వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు పాలకులు చేనేతల పట్ల మొదటి నుంచి కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. చేనేత పవర్ లోమ్ కార్మికుల అభివృద్ధి కోసం 2025 26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మొండి చెయ్యి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతి తక్కువ బడ్జెట్ తో చేనేతకు ఇచ్చిన హామీలను ఏ విధంగా అమలు చేస్తారో ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టాల్సిన బడ్జెట్ను 371 కోట్ల కు కుదించారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో చేనేత కార్మికులు కుటుంబాలు రోడ్డున పడ్డాయని వెంటనే రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో శ్రీధర్, లక్ష్మీ, గీత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ బంద్...విద్యార్థి నాయకుల అరెస్టు

సికింద్రాబాద్, మార్చి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజు ఓయూ బంద్ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల లోని తరగతులను బైకాట్ చేసి ర్యాలీ చేపట్టారు. ర్యాలీని అడ్డుకున్న పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించారు. కొందరు విద్యార్థి నాయకులను పోలీసులు ఆర్ట్స్ కళాశాలలోకి చొరబడి మరి అరెస్టు చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత వారం రోజులుగా సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని శాంతియుతంగా పోరాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, ఓయూ వీసీ, రిజిస్ట్రార్ లు తమకేమీ పట్టనట్టు మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. ఓయూ అడ్మినిస్ట్రేషన్ మొండి వైఖరిని నిరసిస్తూ బంద్ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని అమలు చేస్తామని చెప్పి నేడు నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ఓయూ పరిపాలన భవన్ ముందు విద్యార్థి సంఘాల ధర్నా

సికింద్రాబాద్, మార్చి20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి భారీ గా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఆర్ట్స్ కళాశాల నుంచి మొదలై ఓయూ పరిపాలన భవన్ ముందు వరకు చేరుకుని సర్క్యులర్ ప్రతులు చించివేస్తూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ యూనివర్సిటీలో రాజ్యాంగానికి విరుద్ధంగా సర్క్యులర్ విడుదల చేసి విద్యార్థుల గొంతు నొక్కుతుంటే ప్రభుత్వ పెద్దలు మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉన్నదని అన్నారు. అప్రజాస్వామిక స్కరులర్ విడుదల చేసి ఓయూ విద్యార్థుల సమస్యల పరిష్కారం చేసే బాధ్యత నుండి తప్పించుకోవడానికి ఓయూ వైస్ ఛాన్సలర్ దొడ్డి దారిన సర్క్యులర్ తెచ్చారని మండిపడ్డారు. మేధావుల ను దేశానికి అందించిన ఘన చరిత్ర గల ఓయూ లో నిషేధాలు విధించడం దారుణమని అన్నారు. విద్యార్థులు గత వారం రోజులుగా ఉద్యమాలను నిర్వహిస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓయూ లో అలజడికి కారణం ఐన సర్క్యులర్ ను రద్దు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నాచారం లో మోడీ, మందకృష్ణ చిత్ర పఠాలకు పాలాభిషేకం

సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచారం డివిజన్ లో బీజేపీ సీనియర్ నాయకులు అంజి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,మంద కృష్ణ మాదిగ చిత్ర పఠాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంజి మాదిగ మాట్లాడుతు.. ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల పోరాటం ను ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి మాదిగ ఉప కులాల కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తో, మా పోరాటం విజయవంతం కావడం వెనుక బీజేపీ, ప్రధాని మోడీ కృషి ఉండడం మా మాదిగ కులాల అదృష్టం గా భావిస్తు వారికీ, మా మాదిగ జాతి ముద్దు బిడ్డ, మా నాయకుడు కృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, జిల్లా నాయకులు పోతగాని గోపాల్ గౌడ్,రాగిరి మోహన్ రెడ్డి, ప్రకాష్, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనితా రెడ్డి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, చంద్రమౌళి, అభిషేక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రవికాంత్, గోపి, రాజిరెడ్డి, ఉదయ్,వరలక్ష్మి, ప్రవీణ్, ప్రతాప్ రెడ్డి, ఆనంద్, కృష్ణ, బాలు, శేఖర్, చారీ, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్కు సన్మానం



సికింద్రాబాద్, మార్చ్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీలకు 42శాతంతో చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించేందుకు కృషిచేసిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయ్కుమార్ గౌడ్లు పూలబొకే, శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బాగ్లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేంద్రానికి బీసీ బిల్లు చట్టబద్ధత కోసం పంపించి ఊరుకోబోమని పార్లమెంటులో తమ సభ్యులతో మాట్లాడించి చట్టబద్ధత కోసం కృషిచేస్తామని మహేష్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జనగణన, కులగణన చేసేంతవరకు అనే రాహుల్గాంధీ నినాదాన్ని ఆచరణలో పెడుతున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. 42శాతం స్థానిక సంస్థలతో పాటు విద్యా విద్యోగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని కోరినట్లు చెప్పారు.

## రోడ్డులో పిల్లర్ ఏర్పాటుపై కాలనీ వాసుల అభ్యంతరం



కూకట్‌పల్లి, మార్చ్ 20(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజకీయ పార్టీ నాయకులకు ముఖ్యంగా రాజు కాలనీ వాసులకు మరియు సాయి నగర్ కాలనీ వాసులకు కళ్యాణ్ నగర్ వాసులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బస్ స్టాప్ పరిధిలో గన్ను తిరుపతయ్య ఇంటి వద్ద ఒక పిల్లర్ ప్రభుత్వ స్థలాన్ని తవ్వి ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ పిల్లర్ ప్రజా ప్రయోజనాల కోసం వేసింది కాదన, వ్యక్తిగత ప్రయోజనం కోసం ఏర్పాటు చేశారా? మరియు ఇక్కడ ప్రతి రోజు ఉదయాన్నే స్కూల్ బస్సులో పబ్లిక్ వెహికల్స్ వెళ్లడంలో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కోవాల్సివస్తుంది. మరి ఈ కొత్త పిల్లర్ వలన ఎలాంటి ఉపయోగం లేదని, దీనివల్ల ట్రాఫిక్ మరింత ఇబ్బంది కరంగా అవుతుందని తెలిపారు. దీనిపై సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కళ్యాణ్ నగర్ అధ్యక్షులు వారు వినాయక్ నగర్ అధ్యక్షులు రాజు కాలనీ అధ్యక్షులు స్పందించవలసిందిగా కోరుతూ అందరి దృష్టికి తీసుకు వచ్చానని దీన్ని వెంటనే తొలగించవలసిందిగా కోరారు.

## మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకుడు

### జన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, మార్చ్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం శామీర్ పేట మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ స్వగృహము నందు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ రాజేందర్ ను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పుట్టినరోజు వేడుకలలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర,కొల్లా. శంకర్, వేముల.మహేష్, కలిగినీడి.ప్రసాద్, అడబాల.షణ్ముఖ, సురేంద్రనాథ్,సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం.సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 27న కోర్టు బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు

కూకట్‌పల్లి, మార్చ్ 20(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కోర్టు బార్ అసోసియేషన్ కు ఈ నెల 27 న జరగుతున్న ఎన్నికలలో భాగంగా న్యాయవాది జె.అఖిల రావు బుధవారం సీనియర్ న్యాయవాదులు మరియు తన తోటి సహచర న్యాయవాదులతో పాటు కలసి ఎగ్జిక్యూటివ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు జీపీ రాజేశ్వర్ రావు, నవనీత్ రావు, దండే శ్రీనివాస్ రావు, ప్రకాశ్ రావు, తాండ్రా రమేష్ గౌడ్, వినోద, ఆదిత్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, యాదయ్య, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



## జేబీ కల్చరల్ ఆర్ట్స్ జడల శివ హరిత ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

### – కళల జాతర జాతర 2025పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 20 : హనుమకొండ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఈ నెల 23,సాయంత్రం తెలంగాణ భాషా సాంస్కృతిక వారి సౌజన్యంలో జె బి కల్చరల్ ఆర్ట్స్ జడల శివ హరిత ఆధ్వర్యంలో జరగబోయే "ఉగాది పురస్కారాలు కళల జాతర 2025" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమన్ని గురువారం నాడు పోచమ్మ మైదాన్ లోని రాణి రుద్రమదేవి విగ్రహ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారవేత్త దేశాయిపేట వర్తక సంఘం అధ్యక్షులు, కళాబందు, కళాపోషకులు ఆడపు రవీందర్ మరియు అమ్మ నాన్న అనాధ ఆశ్రమం చైర్మన్ సీతా మహాలక్ష్మి ల చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆడెపు రవీందర్ మాట్లాడుతూ తెలుగువారి మొదటి పండుగ అయిన ఉగాది పేరున కళాకారులకు అవార్డు ఇవ్వడం వారిని గౌరవించుకోవడం అభినందనీయమని, కళల ను కాపాడుకోవడం గొప్ప కార్యక్రమం అని జడల శివ హరితను అభినందించారు. సీతామహాలక్ష్మి మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లులో గత 25 సంవత్సరములుగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఓరుగల్లు ఖ్యాతిని పెంచుతాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జడల శివ హరిత,జనగాం రాము,తోట రవీందర్, పిట్ట రాజేంద్రప్రసాద్, మలిపెద్ది కృష్ణ శాస్త్రి, మార్గం ఎల్లయ్య, పిట్టల చైతన్య లు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, మార్చ్ 20(వాయిస్ టుడే) : ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2025 – 2026 ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సహచర మంత్రివర్గ మండలిని అభినందిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, రవళి రెడ్డి. అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రూ.3,04,965 కోట్లతో రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఉన్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంకు రూ.1,143 కోట్లు కేటాయించగా గ్యాస్ సిలిండర్ రాయితీకి రూ.723 కోట్లు కేటాయించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీకి రూ. 11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకంకు రూ. 6 వేల కోట్లును బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశామని, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ చరిత్రలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప మైలు రాయిగా నిలిచిందన్నారు. విద్య, వైద్యం సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. ఎస్సీ సంక్షేమం కోసం రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.11,405కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.3,591 కోట్లు దాదాపు 72,397 కోట్లు కేటయించడం హర్షణీయమన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, పశు సంవర్ధక ప్రాముఖ్యత కల్పించారన్నారు. సబ్బండ వర్గాలకు అండగా ప్రజాప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువుఅయ్యిందని అన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం రూ.2,862 కోట్లు కేటాయించడం జరిగిందని, పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి వివక్ష చూపితే ఈ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, వారి ఆర్థికాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం సంతోషదాయకం అన్నారు. కేటీఆర్.. హరీష్.. అవాకులు చెవాకులు ప్రజలు గమనిస్తున్నారన్నారు అని అన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ప్రసంగం అన్నారు. గవర్నర్ ప్రసంగం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లైన్ లోనే మాట్లాడతారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మీరు మంత్రిగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పలుకులే గవర్నర్ పలుకుతారాని చిన్న విచక్షణ జ్ఞానం లేకుండా పోయిందన్నారు. మీరు చేసిన దరిద్రపు పాలనలో చేసిన అప్పులకే 15 నెలల్లోనే 90 వేల కోట్లు పోయిందన్నారు. మీ హయాంలో ఏ వర్గంకు న్యాయం చేసారు, అన్ని వర్గాలను మోసం చేసారని అన్నారు, అనేక పాఠశాలలు మూసి వేశారు, విద్యార్థులను మోసం చేసారు, విద్య రంగాన్ని భ్రష్టు పట్టించారు. ప్రజా ప్రభుత్వంలో 58 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగం భృతి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు నట్టేటా ముంచారు. నిరుద్యోగులు ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో పండుగ చేసుకుంటున్నారని, దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. నిరుద్యోగులు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నోటిఫికేషన్ ను పకడ్బందీగా, ప్రణలికబద్ధంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాము అన్నారు. ఈ బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీలకు పెద్దపీట వేశారన్నారు. అబద్ధపు విమర్శలను తిప్పి కొడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలు మా నినాదం అని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 అనే ప్రణాళికతో సీఎం పాలనను ముందుకు నడిపిస్తున్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిణామం 200 బిలియన్ డాలర్లు. రాబోయే ఐదేళ్లలో ఐదు రెట్లు అభివృద్ధి చేసి 1000 బిలియన్ డాలర్లు ఉండేలా కార్యాచరణ ఉంటుందన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు అల్ ద బెస్ట్

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఈనెల 21 నుండి జరగబోవు పదవ తరగతి పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు మండల విద్యాధికారులు, పరీక్ష సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టరు హనుమంతరావు జూమ్ మీటింగ్ ద్వారా ర నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా లో పదవ తరగతి పరీక్ష కు 8632 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారు. .50సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకుగాను చీఫ్ సూపరిడెంట్లు 50 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 50 మంది, ఇన్విజిలేటర్స్ 576 మంది ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి తరగతి పరీక్షలు సజావుగా జరగడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ మీటింగ్ లో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాం రెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## గంధ మల్ల రిజర్వాయర్ కొరకు భూ సేకరణ నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా జరుగాలి

### :–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– గంధ మల్ల రిజర్వాయర్ కొరకు భూ సేకరణ నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతంగా తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం రోజు ఆలేరులో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలేరు విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గంధ మల్ల రిజర్వాయర్ వల్ల అతి తక్కువ భూసే కరణ, ఎలాంటి ముంపు గ్రామాలు లేకుండా 1.41 టీఎంసీ ప్రతిపాదనతో ప్రభుత్వం నిర్ణయించడంతో తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 100కి పైగా గోదావరి జనాలతో చెరువులు నింపడానికి కృషిచేసిన ఇరిగేషన్ అధికారులను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎస్సీ ఇ ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈ ఈ లు, ఎ ఈ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు పవిత్రంగా జరుపుకోవాలి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):– పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అదనపు కలెక్టర్ వీరారెడ్డిలు అన్నారు. గురువారం టిఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు లో హాజరై ముస్లిం ఉద్యోగులకు ఖర్జూర పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ముస్లిం సోదర, సోదరీమణులు తగిన జాగ్రతలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జె ఎ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిజిఓ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, టి జి ఓ , సెక్రటరీ ఖదీర్, నాన్ గెజిటెడ్ ట్రెజరర్ శ్రీకాంత్, శ్రీనివాస్, ముస్లిమ్ మత పెద్దలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణారావు అక్రమ కుతంత్రాలను ఎండగడతాం

### కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న



కూకట్‌పల్లి, మార్చ్ 20(వాయిస్ టుడే): గత ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? వంద పడకల ఆసుపత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా? ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? మూతబడిన ఐడిపిఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? అమాయక ప్రజలు నీవు చెప్పిన మోస పూరితమైన మాటలు నమ్మి, ఓట్లేసి నిన్ను గెలిపించారు, ఇప్పుడు మోసపోయారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి నిన్ను బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా...!? ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు? అంటూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నీవు పట్టుమని ఒక గంట సేపు నీ కార్యాలయంలో కూర్చున్నావా? అటు పేద ప్రజలు నివసించే మురికివాడల ప్రాంతాల్లోకి వెళ్లి పట్టమని ఒక గంట పాటు వారి సమస్యలు తెలుసుకున్నావా? అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏళ్ల క్రితం మాజీ కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి? ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్కమ్ టాక్స్ డిపార్ట్ మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, నియోజకవర్గం కార్యకర్తలకు నిత్యం అందుబాటులో అంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఎవరొచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఆదరిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం ఒక అర్ధగంట ఉంటే చాలు, ఆ తర్వాత నువ్వు ఎక్కడ వెళ్తావో, ఏం చేస్తావో ఎవరికీ తెలియదు, కేవలం నీకు, నీ అనుచరులకు మాత్రమే తెలుసు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధు మోహన్, గజానంద్, జెల్లా శివా తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

## ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి



వరంగల్ (వాయిస్ టుడే ) మార్చి 20: పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం నాడు వరంగల్ ఏనుమాముల మార్కెట్ పరిధిలో గల ముసలమ్మ కుంటలో పది ఎకరాల విశాలమైన విస్తీర్ణ స్థలంలో ఏర్పాటుచేసిన పండ్ల మార్కెట్ ను వర్ధన్నపేట ఏమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి ఆమె ప్రారంభించారు. మార్కెట్లో మామిడికాయల వేలం వేసి మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు వేలం ప్రక్రియను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్దది ఏనుమాముల మార్కెట్ అని, ఈ మార్కెట్ కు ఆనుకొని ప్రత్యేకంగా పండ్ల క్రయవిక్రయాల కొరకు ప్రభుత్వం కేటాయించిన పది ఎకరాల స్థలంలో ప్రారంభించుకోవడం జరిగిందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండే విధంగా మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి నిధులుగా మంజూరుకి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

మార్కెట్కు వచ్చే రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించుటకు తన నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్కు చేరుకోవడానికి జి డబ్ల్యూ ఎం సి ద్వారా రోడ్డు వేయిస్తామన్నారు. ఈ మార్కెట్ ఏర్పాటు వల్ల ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడం వల్ల రైతులు పండించిన మామిడి పంటకు మంచి ధర పొందే అవకాశం ఉందన్నారు. మామిడికాయ వ్యాపార లావాదేవీలకు స్థలం లేకపోవడం వల్ల గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తున్నారని, వరంగల్ జిల్లా నుండే కాకుండా పరిసర జిల్లాలైన ఖమ్మం సత్తుపల్లి కరీంనగర్ చిత్తూర్ జగిత్యాల సూర్యాపేట జిల్లాల నుండి మామిడి పండ్లు విక్రయించుటకు వచ్చే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతోపాటు ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. కార్మికుల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి మార్కెట్లో కనీస సౌకర్యాలు వెంటనే కల్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వాట్సాప్ గ్రూప్ గ్రూప్ ద్వారా వ్యవసాయనాలు లేకుండా పండ్లను పండించడంపై సూచనలు చేస్తున్న పట్ల కలెక్టర్ ను అభినందించారు. లాభాలకు బదులుగా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్గానిక్ పండ్లను పండించాలని మంత్రి కోరారు. ప్రణాళికబద్ధంగా మార్కెట్ ను అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి నిధులు మంజూరు చేయిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రత్యేకంగా పండ్ల కొరకు ఏర్పాటు చేసిన హోల్సేల్ మార్కెట్లో ప్రణాళిక బద్ధంగా కోల్డ్ స్టోరేజ్ మంచినీటి సౌకర్యం గోడౌన్ క్యాంటీన్ విద్యుద్దీకరణ ఏర్పాటు చేయుటకు గాను మార్కెటింగ్ ఉద్యానవ వనాల శాఖల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె నాగరాజు మాట్లాడుతూ పది ఎకరాల విస్తీర్ణస్థలంలో రైతుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పండ్ల మార్కెట్ మార్కెట్లో ఏ విత్తనాలు జరిపి ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మార్కెట్లో అన్ని వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో వెంటనే కనీస సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా అధిక మామిడి పంట పండించిన రైతులకు మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ శాఖ శ్రీనివాస్ , డిప్యూటీ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీంద్రరావు, ఫ్రూట్ మర్చంట్ ప్రెసిడెంట్ వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ రైతులు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్

## ఇంటి రిజిస్ట్రేషన్ కోసం 20వేలు డిమాండ్

## బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: అత్యాశ కొంపకు చేటు అన్న చందంగ మారింది రిజిస్ట్రేషన్ అధికారుల పరిస్థితి.. అవినీతిలో మునిగి తేలుతూ చట్టానికి విరుద్ధంగా, రూల్స్ కు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ లు చేస్తూ ప్రతీ రోజు లక్షల్లో డబ్బులు మూటగడుతున్న రిజిస్ట్రేషన్ శాఖ అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు వలవేసి పడుతున్నారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో స్టేషన్ ఘనపూర్ సబ్ రిజిస్టార్ పర్వతం రామకృష్ణ ఏసీబీ అధికారులకు చిక్కారు. ఒక వ్యక్తి ఇంటి రిజిస్ట్రేషన్ కోసం 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రిజిస్టార్ తో పాటు అతని ప్రైవేట్ అసిస్టెంట్ అద్నూరి రమేశ్ ను కూడా ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రామకృష్ణ ఆరు నెలల క్రితమే జనగామ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఘనపూర్ కు బదిలీపై వచ్చారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో దాడులు చేశారు. సబ్ రిజిస్టార్ రామకృష్ణ ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కాడన్న వార్త బయటకు రావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఒక్కసారిగా వణుకుపుట్టింది. గతంలో ఘనపూర్ రిజిస్టార్ గా పనిచేసిన అంజాత్ ఖాన్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో ప్రస్తుత ఘనపూర్ రిజిస్టార్ రామకృష్ణ ఏసిబి దొరకడం కొంత చర్చకు దారితీసింది.




# ముత్తారంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన

ముదిగొండ మండలం మార్చి 20 వాయిస్ టుడే : ముదిగొండ మండలం ముత్తారం గ్రామం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్,మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ద్వారా వచ్చిన %వీ+చీ=జు+టా% నిధుల నుండి 11 లక్షల విలువ గల సీసీ రోడ్లకు గురువారం శంఖుస్థాపన చేశారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, గ్రామ కార్యదర్శి గౌతమి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు,కొప్పుల రామయ్య, కొండ వీరబాబు,కాకి వీరభద్రం,తాళ్ళ ఉపేందర్,కొమ్మినేని నాగయ్య,గోళ్ళమూడి రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్

## బి.సి బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు

## - టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్




వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 20: సామాజిక న్యాయానికి కుల జనగణన ఎక్సేరే లాంటిదని, సామాజిక న్యాయమే తన జీవిత లక్ష్యమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి, అసెంబ్లీ ఎన్నికల వేళ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు గాను టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేర వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయవాదులు గురువారం వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాల్ లో మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ముద్దసిర్, కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,రాష్ట్ర కన్వీనర్లు కూనూరు రంజిత్ గౌడ్, పిల్లి కార్తీక్,కందుకూరి రజనీకాంత్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, పులి సత్యనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ లు మాట్లాడారు.

దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో కుల జనగణన జరిపి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, బి.సి ఉద్యమకారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బి.సి జనగణన చేయక పోవడం దుర్మార్గమని, అణగారిన వర్గాల దుస్థితిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ బి సి ల కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సి ల కోసం ఎ బి సి వర్గీకరణ బిల్లును ఒకేరోజు అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప చా రితాత్మక విషయమని అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బి.సి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్,మహేష్ గౌడ్,కొండ సురేఖ,మధుయాష్కీ ఇతర మంత్రులకు తెలంగాణ అణగారిన వర్గ ప్రజలు రుణపడి ఉంటారని వారు అన్నారు.

అసెంబ్లీలో బిల్లు తీర్మానంతోనే బి.సి లు ఆగిపోరాదని రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టం చేసే వరకు పోరాటం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్లు చట్టం అయ్యే వరకు మరో తెలంగాణ ఉద్యమం లాగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గునిగంటి శ్రీనివాస్, దయాన్ శ్రీనివాస్,కొక్కొండ రమేష్,సిద్దునాయక్,చిర్ర రాజు,రమేష్ నాయక్,సురేష్,ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, శ్రీలత, ప్రియాంక, తులసిగారి రాజబాపు,అమృత రావు,దండు మోహన్,హరీష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# రంగశాయిపేటలో ముగిసిన మహంకాళి బోనాలు

## - అట్టహాసంగా నాగవెల్లి పట్నం.. అన్నదానం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 20 : నగరంలోని రంగశాయిపేటలో మహంకాళీ అమ్మవారి కళ్యాలు మహోత్సవాలు గురువారం ముగిసాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఆలయ పూజారి పరాశరభటమ్ శ్రీనివాసాచార్యుల చేతుల మీదుగా అభిషేకాలు, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒగ్గు కళాకారులు ఆలయంలో నాగవెల్లి పట్నం వేసి అమ్మవారి జీవిత చరిత్రను తెలిపారు. ఉత్సవాలలోని చివరి ఘట్టంలో భక్తులు పూనకాలతో ఊగిపోయారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ అమ్మవారి నామస్మరణలతో, జయజయ ధ్వనులతో మార్మోగింది. పాతనాటి వంశీయులతో పాటు పోతు, అడుప, తోట, చింతపట్ల వంశీయులలతో పాటు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

ఉత్సవాల సందర్భంగా మిల్స్ కాలనీ పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మజనార్ధన్, పెరుమాండ్ల రమేష్, పాకాల చక్రదర్, టీఎన్జీఓస్ నగర అధ్యక్షులు శెంకేసి రాజేష్, జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు రావుల నరేష్, వలుపదాసు కృష్ణ, మండల నరసింహరాములు, పోతు రమేష్, బూర సంతోష్ అంకాల జనార్ధన్, మోడెం ప్రవీణ్, ముండల సురేష్ బజ్జూరి రవి, తివారి మహేష్ ఆలయ కమిటీ చైర్మన్ పాకనాటి చక్రపాణి, లింగమూర్తి, అడుప వేణు డాక్టర్ పోతు సుదర్శనం, పాతనాటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎంప్లాయిస్ ఖో-ఖో పోటీలకు గోగు నారాయణ



హనుమకొండ, వాయిస్ టుడేబీ వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గోగు నారాయణ "ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి ఎంప్లాయిస్ ఖో-ఖో" పోటీలకు ఎంపికయ్యారు. జనవరి నెలలో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఖో-ఖో ఫైనల్ సెలక్షన్ లో వరంగల్ జిల్లా తరపున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనపరచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక అయ్యానని నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీ లోని వినయ్ మార్గ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో ఈ నెల 21 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర సివిల్ ఎంప్లాయిస్ పురుషుల ఖో-ఖో జట్టు తరపున పాల్గొంటున్నానని నారాయణ తెలిపారు.



# పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

## భద్రకాళి చెరువు పూడికతీత పనులను మంత్రి సురేఖ పరిశీలన

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.అర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## న్యూ లక్ష్మీపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపన

ముదిగొండ మండలం మార్చి 20 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామం లో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క MNREGS మంజూరైన 18 లక్షలు నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 18 లక్షలు అడిగిన వెంటనే నిధులు కేటాయించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరియు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్కకి న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకధాని కన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు పురుషోత్తం యాదవ్ ఊరుకొండ రాజు కొట్టే శ్రీనివాసరావు వాకధాని చెన్నారావు పంచాయితీ కార్యదర్శి దేగల సురేష్ మాజీ వార్డు మెంబర్లు మారుతి వీరయ్య సయ్యద్ రఫీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్ సయ్యద్ నాగుల్ మీరా వాకదాని రాంబాబు చెరుకూరి నాగేశ్వరరావు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ సహకార పరపతి సంఘం షాప్ తనిఖీ

ముదిగొండ మండలం మార్చి 20 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని పెద్ద మండవ గ్రామంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం షాప్ ను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర మరియు ముదిగొండ వ్యవసాయ అధికారి టి. వేణు యాదవ్ సందర్శించి యూరియా మరియు డి ఎ పీ మొదలగు వాటిని పరీక్షించారు అలాగే వరి క్షేత్రంలో రైతులతో ముచ్చటించి పంట పొలాలకు నీరు అందుబాటులో ఉంటుందా అలాగే సాగర్ నుండి నీరు వస్తుందని రైతులని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులతో వరి పొలంలో వచ్చే వివిధ పురుగు లను మరియు రోగాలను గురించి తెలియపరిచారు. వరిలో కాండం తులసి పురుగు చూడడం జరిగింది. దానికి నారుమడిలో 3 గ్రాముల గులకలను ఒక కేజీ ఒక ఒక ఎకరం నారుమడికి చల్లుకోవాలని సూచించారు అలాగే మొక్కజొన్న కోత దశలో ఉన్నదని రైతులను అడిగి తెలుసుకున్నారు.రైతులు ముఖ్యంగా పంట నమోదు చేసుకోవాలని రైతును ఉద్దేశించి చెప్పారు .ఈ పంట నమోదు వలన ప్రభుత్వము కొనుగోలు కేంద్రంలో ఆన్లైన్లో లేకపోతే ఇబ్బంది పడతారని రైతులకు వివరించారు ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. రమేష్, మరియు రైతులు పాల్గొన్నారు.



## పేదలకు సేవలు అందిస్తున్న వసంత చారిటబుల్ ట్రస్ట్

### మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

భీమదేవరపల్లి, మార్చ్ 20,( వాయిస్ టుడే): భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో గంగిరెద్దుల కాలనీకి చెందిన గంట రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబం ఆర్థిక పరిస్థితిని స్థానిక యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం మృతుడి కుటుంబానికి అందజేశారు, మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో గౌరవనీయులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటారు,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జక్కుల అనిల్ యాదవ్,వల్లపు మహేందర్, చిట్కూరి అనిల్,తాళ్ల ప్రవీణ్ సీనియర్ నాయకులు గద్ద ఐలయ్య, కోహెడ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రిశ్వంత్



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 21 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా స్థాయి అథ్లెటిక్స్ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర హుస్నాబాద్ 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి గౌరవేని రిశ్వంతు 16 సంవత్సరాల బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ మరియు 100 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనడాని పాఠశాల పిడి ఆర్.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 23 వ తేదిన గార్డియం ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ లో పాల్గొంటున్నట్లు పిడి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రిశ్వంతును సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి ,ఎంఇఓ బండారి మేడం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవ రెడ్డి మరియు ఉపాధ్యయ బృందాం అభినందించారు.

# పేద వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: కడియం శ్రీహరి

**అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు**

**వాస్తవానికి దగ్గరగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్**

**బడ్జెట్లో సాగు నీటి రంగానికి పెద్ద పీట**

**6 గ్యారెంటీల అమలుకు బడ్జెట్లో 53వేల కోట్లు కేటాయింపు**

**వచ్చే వర్షాకాలంలోగా ప్రతీ ఎకరానికి సాగు నీరు**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ప్రతీ గ్రామంలో అభివృద్ధి... ప్రతీ ఇంటికి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన 39మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 4వేల 524రూపాయల చెక్కులను అలాగే 43మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 17లక్షల 55వేల 500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఆడపిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఆర్థిక పడకుండా వారికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందని తెలిపారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 53వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. అయినా కొంత మంది 6గ్యారెంటీలు ఏమయ్యాయి అని అంటున్నారు. వాళ్ళను చుస్తే నవ్వాలో, జాలి పడాలో అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లోగ లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. 16వ తేదీన నిర్వహించిన భారీ బహిరంగ సభను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, రైతులకు, యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో రానున్న రోజులలలో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిలకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింపచేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రవర్ణ పేదలను ఆదుకోవాలి**

**సిద్దిపేట జిల్లా రెడ్డి జె ఏ సి అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 21 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో అగ్రవర్ణ పేదలకు వర్తింప చేసేవిదంగా చూడాలని హుస్నాబాద్ మండలం పందిల్లా గ్రామంలో రెడ్డి జె ఏ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నాయకులు ప్రభుత్వనికీ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షం లో ఉన్నప్పుడు రెడ్డి లలోని నిరుపేదలను ఆదుకునే బాధ్యతను తీసుకుంటాం అని రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభ లల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెడ్డి నాయకులు పాలుగోన్ని ఉపన్యాసలు మాట్లాడినారని, రెడ్డి ల లో అనేక మంది ఉన్నత చదువులు చదువుకోని ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగం తో జీవితం గడుపుతున్నారు రెడ్డి కుటుంబాలల్లో కొంత మంది నిరుపేదలు కనీసం రెండు పూటలు కూడా తినలేని పరిస్థితి లో ఉన్నారు అటు ఉద్యోగాలు లేకుండాఉన్నది ఇటు ఉపాధి లేకుండా ఉన్నారు రెడ్డి కుటుంబాల లో అనేక మందికీ వ్యవసాయ భూములు లేక జీతాలు ఉండి బతుకుతున్నారు రెడ్డి యువత మంచి చదువు చదువుకోని కూడా ఎక్కడో దూర ప్రాంతలు వెళ్లి తక్కువ జీతాలకు పని చేస్తూ కాలం గడుపుతున్నారు ప్రభుత్వం ప్రవేశ పెట్టె ప్రతి పథకం లో రెడ్డిలకు వర్తింప చేయాలి ఈ రాష్ట్రము లో ప్రభుత్వం ఏర్పాటు కు రెడ్డి లు ఓట్లు వేయడం లేదా రాష్ట్రనికి వచ్చే ఆదాయం లో రెడ్డి లు పన్నుల రూపం లో చెల్లిస్తాలేరా అయినా ప్రభుత్వం పట్టించుకోవడానికి ఎందుకు వెనుకంజ వేస్తుందో తెలియడం లేదు రాష్ట్రము లో ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకొనేవిధంగా చూడాలి అని కోరారు. రెడ్డి లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకపోతే రెడ్డి జె ఏ సి నిరుపేద రెడ్డిలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి, అలమల్ల నర్సింహా రెడ్డి అయిలేని శంకర్ రెడ్డి అయిలేని గాల్ రెడ్డి సంపతి రాజి రెడ్డి ఏలురి మల్లా రెడ్డి మంద జానకి రాం రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

## హరీష్ రావుపై పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన హైకోర్టు

### హర్షం వ్యక్తం చేసిన హరీష్ రావు టీం సభ్యుడు బత్తుల జగ్జీవన్ రామ్



వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 21 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును హైకోర్టు కొట్టివేస్తూ స్పష్టమైన తీర్పు ఇచ్చింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో హరీష్ రావుపై 2024 డిసెంబర్లో కేసు నమోదు అయింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ కూడా చేయకుండా పోలీసులు %ఖీ×=% ఫైల్ చేశారు. దీంతో తనపై కుట్రపూరితంగా తప్పుడు కేసు నమోదు చేశారని హైకోర్టును ఆశ్రయించిన హరీష్ రావు.. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కోర్టులో సాగిన సుదీర్ఘ వాదనల అనంతరం హైకోర్టు ఈరోజు తుదితీర్పును వెలువరించింది. హరీష్ రావుపై నమోదు చేసిన కేసులో ఎలాంటి ఆధారాలు లేని కారణంగా కేసును కొట్టివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠమని బీఆర్ఎస్ నాయకులు, బత్తుల జగ్జీవన్ రామ్ హరీష్ అన్న సైన్యం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈజీఎస్ ద్వారా నీటి కుంటలను నిర్మించుకోవాలి: ఏడిఏ సరిత

పాలేరు,మార్చి 20 (వాయిస్ టుడే ): రాను, రాను ప్రతీ సంవత్సరం భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, సహకారంతో రైతుల వ్యవసాయ భూముల్లో నీటి కుంటలను ఈజీఎస్ ద్వారా నిర్మించుకొని భూగర్భ జలాలు పెంపొదించుకోవాలని కూసుమంచి ఏడిఏ సరిత కోరారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలో జరిగిన రైతుల అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడుతూ..వ్యవసాయ భూమిలో వాలు ఉన్న ప్రదేశంలో భూమిని చూపించినట్లైతే రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి కోరిన పరిమాణంలో నీటి గుంటలు తవ్వించే ఏర్పాటును ప్రభుత్వమే ఆర్థిక సాయం అందిస్తుందని,తద్వారా వర్షపు నీటిని నిల్వ వుంచుకొనే అవకాశం ఉందని అన్నారు. ఆసక్తిగల రైతులు వ్యవసాయ శాఖ ఏఈఓలను కానీ మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలని కోరారు. అనంతరం రైతులకు పామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన కల్పించారు. పామాయిల్ పంట సాగులో ఉన్న సబ్సిడీ విధానాల గురించి రైతులకు వివరించారు.అనంతరం వరి కోతల గురించి, సాగునీటి లభ్యత గురించి రైతులతో చర్చించారు.

# దొంగే దొంగా అన్న చందంగా కేటీఆర్, హరీష్‌ల విమర్శలు

**రైతులపై మొసలి కన్నీరు ం కారుస్తున్న మీ డ్రామాలు**

**బీఆర్ఎస్ నేతల కండ్లు మండుతున్నాయి**

**ప్రజల మేలు కోరే బడ్జెట్ పై విపక్షాల విమర్శలు తగవు**

**– స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: గత పది సంవత్సరాల బిఆర్ఎస్ కేసీఆర్ పరిపాలనలో రైతులకు పంట నష్టపరిహారం కానీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన దానిపై నేడు మొసలి కన్నీరు కారుస్తున్న కేటీఆర్, హరీష్ రావులు నాడు స్పందించలేదు కానీ.. రైతుల పక్షాన శ్రమిస్తున్న ప్రభుత్వంపై కేటీఆర్ హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే దొంగే దొంగా అన్న చందంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. గురువారం జంగా రాఘవ రెడ్డి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా పోలీసులపై ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం మీది కాదా? ఎందరు ఆత్మహత్యలు చేసుకున్నారో కూడా రికార్డు కూడా లేకుండా చేసిన పాపం మీది కాదా? అని ప్రశ్నించారు. కనీసం పంట నష్టపరిహారం ఇచ్చిన ఘటనలు మీపాలనలో ఉన్నాయా అని ఒకసారి చూసుకోవాలని హితవు పలికారు. రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న మీ డ్రామాలను రైతులు అర్థం చేసుకున్నారు కనుకనే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా ఇచ్చిన సంగతి మరవవద్దని రాఘవ రెడ్డి ఎద్దేవా చేసారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దేవాదుల కింద ప్రాజెక్ట్ కింద పంటలు చేతి కందేవరకు సాగునీటి ని అందించేందుకు, ఇప్పుడు వేసిన పంటలను నష్టపోకుండా ఎన్ని ఇబ్బందులు ఉన్న దేవాదుల నీళ్లు అందించేందుకు రాష్ట్ర సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చేసి దేవన్నపేట పంప్ హౌస్ లో ఉన్న 800 క్యూసెక్కుల నీటిని సరఫరా చేసే పంప్ ను స్విచ్ ఆన్ చేస్తే బిఆర్ఎస్ నేతలకు కండ్లు మండుతున్నాయని.. ఓర్చుకోలేక పస లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాలలోని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ చూపుతుంటే రైతుల్లో ప్రభుత్వంకు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో నీతి మాలిన విమర్శలు చేస్తున్నారని రాఘవరెడ్డి మండిపడ్డారు. రైతు ప్రభుత్వం అయిన ఇందిరమ్మ రాజ్యం పై మాట్లాడే నైతిక అర్హత కేటిఆర్, హరీష్ రావులకు లేదని జంగా రాఘవ రెడ్డి పేర్కొన్నారు.

**బడ్జెట్ పై ప్రతిపక్షాల విమర్శలు తగవు..**

రాజీవ్ యువ వికాసం,యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా,రైతన్నలు, మహిళలకు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని రంగాల ప్రజల శ్రేయస్సునే పరమావధిగా బడ్జెట్ కేటాయింపులు చేయడం పట్ల జంగా రాఘవ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. వ్యవసాయ, సంక్షేమ రంగానికి పెద్దపీట వేసి గ్రామీణ ప్రజలు అభివృద్ధి కావడం ప్రతిపక్ష పార్టీలకు మింగుడు పడడం లేదని పేర్కొన్నారు. విద్యారంగానికి గత ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు కేటాయించి చిత్త శుద్ధి చాటిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యం పట్ల ప్రజల్లో వస్తున్న ఆదరణను ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బిజేపీలు తట్టుకోలేక అవాకులు, చవాకులు పేలుతున్నారని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి విమర్శించారు.